క్లుప్తంగా

బీపీ మండల్‌కు నివాళి



మిర్యాలగూడ : బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ఎస్‌పీ క్యాంపులో గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో బిహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి అనేక పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. బీసీలను ఏకం చేసి ఉద్యమం నడిపించిన వ్యక్తి బీపీ మండల్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మురళి యాదవ్, కొత్రపిడత సురేష్, దాసరాజు జయరాజు, శివకృష్ణ, రాజశేఖర్, సుందర్శన్, మందా లక్ష్మణ్, హరీష్ పాల్గొన్నారు.

సదస్సుకు తరలిన ఓబీసీ న్యాయవాదులు



హైదరాబాద్‌కు తరలివెళ్తున్న న్యాయవాదులు

మిర్యాలగూడ టౌన్ : ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సుకు మిర్యాలగూడ నుంచి ఓబీసీ న్యాయవాదులు భారీగా తరలివెళ్లారు. వారిలో ఓబీసీ న్యాయవాదులు లింగంపల్లి శ్రీనివాస్, కంచుకొమ్ముల శ్రీను, కరణం లింగయ్య, శ్రీధర్ గౌడ్, పూసపాటి పరమేష్, వాకిటి శ్రీనివాస్, మక్తాల రాములు, రెడ్డిపల్లి సైదులు, పులి శ్రీరాములు, మహంకాళి రాజేష్, జంగిలి ఎల్లయ్య, సాయికుమార్ యాదవ్, మోదాల మల్లేష్ యాదవ్, బట్టు వెంకట్, వీడీ దుర్గాప్రసాద్, వలసాని నాగరాజు, ఖమ్మంపాటి రామకృష్ణ, భూక్య రమేష్ ఉన్నారు.

డ్రగ్స్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రామ్మూర్తి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం పశువుల సంత నిర్వహిస్తుండడం వల్ల పలు జిల్లాల నుంచి వ్యాపారస్తులు వస్తూపోతుంటారు. ఇందులో భాగంగా స్థానిక ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్‌లో భాగంగా డ్రగ్స్, మాదక ద్రవ్యాల వాడకం, దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రవీణ్‌కుమార్, బాలాజి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



కార్మికులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రవి

మిర్యాలగూడ : కార్మికులు గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాడపల్లి ఎస్ఐ రవి అన్నారు. ఆదివారం దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో వలస కార్మికులకు గంజాయిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి సేవించడం వల్ల మత్తులో హత్యలు, చోరీలు వంటి నేరాలు జరుగుతున్నాయని అన్నారు. గంజాయిని విక్రయించినా, సేవించిన వారి వివరాలను పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న నవీన్ కుమార్

గుర్రంపోడు : నిరుపేదలకు ధర్మరక్షా ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షుడు అనుముల నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కొప్పోలు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గట్టుపల్లి యాదగిరిరెడ్డి కుటుంబానికి, పక్షవాతంతో బాధపడుతున్న పాలోజు అంజయ్య కుటుంబానికి ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు కొమ్ము రామదాసు, కార్యదర్శి నేనావత్ శంకర్ నాయక్, కోశాధికారి అయితరాజు నాగరాజు, గోవిందనాయక్, లచ్చునాయక్, తేలుకుంట్ల రవి, వెంకటాచారి, రామకృష్ణ, నరేష్, నవీన్ పాల్గొన్నారు.

బడికి నిధులేవీ..?

- పాఠశాలల స్టేషనరీకి నిధుల కొరత
- నిర్వహణ గ్రాంట్ ఆలస్యమైన వైనం
- సొంత డబ్బులు వెచ్చించి సౌకర్యాలు సమకూర్చుకుంటున్న టీచర్లు



హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

హాలియా : సాధారణంగా సర్కార్ బడుల నిర్వహణకు ప్రభుత్వం ఏడాదికి రెండు పర్యాయాలు స్కూల్ గ్రాంట్ కింద నిధులు మంజూరు చేస్తుంది. 2024–25 విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు స్టేషనరీ కొనుగోలుతో పాటు పాఠశాలల నిర్వహణకు నిర్దేశించిన మెయింటేనెన్స్, స్కూల్ గ్రాంట్ నిధులు విడుదల కాలేదు. ఫలితంగా రిజిస్టర్లు, డస్టర్లు, చాక్‌పీస్‌ల కొనుగోలుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి. మరికొన్ని పాఠశాలల్లో టీచర్లే సొంత డబ్బులు వెచ్చించి కొంతమేర సౌకర్యాలు సమకూర్చుకుంటున్న సందర్భాలు అక్కడక్కడ ఉన్నాయి. గతంలో విద్యార్థుల సంఖ్య లెక్క ప్రకారం మెయింటేనెన్స్, స్కూల్ గ్రాంట్‌లను ప్రభుత్వం విడుదల చేసేది. ఈ విద్యా సంవత్సరం బడులు తెరిచి మూడు నెలలు గడుస్తున్నా నిధులను విడుదల చేసే విషయంలో ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

నియోజకవర్గ వ్యాప్తంగా 350 పాఠశాలలు

నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు సుమారు 350 ఉన్నాయి. వీటిలో సుమారు 10వేలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం ఏటా రెండు విడతలుగా అందించే గ్రాంట్‌తో పాఠశాలల్లో చాక్‌పీసులు మొదలుకుని హాజరు రిజిష్టర్లు, ఇతర అవసరమైన సామగ్రి ప్రయోగశాల రసాయనాలను పాఠశాల నిధుల నుంచే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకు నిధులు విడుదల చేయని కారణంగా బడుల నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడు తున్నాయని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

నిధులు మంజూరు కాలేదు



గత ఏడాది చివరి వరకు పాఠశాలల నిర్వహణ నిధులు వచ్చాయి. ఈ విద్యాసంవత్సరం ప్రారంభం అయిన నాటి నుంచి ఇంకా ప్రభుత్వం నుంచి గ్రాంటు విడుదల కాలేదు. ప్రస్తుతం సౌకర్యాలను తామే సమకూర్చుకుంటూ ఇబ్బందులు లేకుండా చూస్తున్నాము. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి.

–మన్నెం వెంకటేశ్వర్లు, వెల్మగూడెం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

రెండు విడతల్లో మంజూరు కావాల్సిన నిధులు ఇలా..

విద్యార్థుల సంఖ్య	రావాల్సిన మొత్తం రూ.
1 నుంచి 30 మంది విద్యార్థులకు	10,000
31 నుంచి 100 విద్యార్థులకు	25,000
101 నుంచి 250 విద్యార్థులకు	50,000
251 నుంచి 1000పైన విద్యార్థులకు	75,000

విషజ్వరాలతో విలవిల !



మాల్ వెంకటేశ్వర్ నగర్ రోడ్డు వెంట వ్యర్థాలు, మురుగు

- చింతపల్లి మండలంలో విజృంభిస్తున్న డెంగీ, టైఫాయిడ్
- సాధారణ జ్వరమని నిర్లక్ష్యం చేస్తే పడిపోతున్న ప్లేట్‌లెట్స్
- రెండు రోజుల క్రితం విద్యార్థి మృతి
- అప్పులపాలవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు



గోడకొండలో శుభ్రం చేయని మురుగు కాలువ

చింతపల్లి: చింతపల్లి మండల ప్రజలు విషజ్వరాలతో విలవిలలాడుతున్నారు. మండలంలో డెంగీ, టైఫాయిడ్ ప్రబలుతుండటంతో ప్రజలు మంచమెక్కుతున్నారు. మండల పరిధిలోని సాయి రెడ్డిగూడెంలో రెండు రోజుల క్రితం విష జ్వరంతో ఎనిమిదవ తరగతి విద్యార్థి మాల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. జ్వరాల బారిన పడ్డ వారు జలుబు, కాళ్లు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. ప్లేట్లెట్స్ పడిపోయి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఈ జ్వరాల బారిన పడిన వారు హైదరాబాద్, దేవరకొండ వంటి ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. చికిత్సకు వేలల్లో ఖర్చు అవుతుండటంతో సామాన్యుడు, మధ్యతరగతి ప్రజలు అప్పుల పాలవుతున్నారు.చిన్న పిల్లలకు కూడా జ్వరాల బారిన పడుతున్నారు. దీనితో పిల్లల తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వ వైద్యాశాలలో డెంగీ, టైపాయిడ్ జ్వరాలకు వైద్యం అందుబాటులో ఉన్నా ప్రాణభయంతో రోగులు ప్రైవేటు అసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. జ్వరం వచ్చిన వారికి రెండు రోజుల్లోనే ప్లేట్లెట్స్ పడిపోతున్నాయని పేర్కొంటున్నారు.

జాగ్రత్తలు పాటించాలి

సీజనల్ వాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇంటి చుట్టూ, చెత్త, చెదారం, నీరు నిల్వ ఉండకుండా చూడాలి. గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స, మందులు అందుబాటులో ఉన్నాయి.

– వంశీకృష్ణ ప్రభుత్వ వైద్యాధికారి, మాల్ వెంకటేశ్వర్ నగర్

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

వర్షాకాలం కావడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురుగునీరు రోడ్లమీద మీదనే పారుతోంది. దోమలు ఈగలు పెరిగిపోతున్నాయి. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం లోపించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

బీపీ మండల్ సిఫార్సులను అమలు చేయాలి



మిర్యాలగూడ : నివాళులర్పిస్తున్న నాయకులు



దేవరకొండలో..

మిర్యాలగూడ టౌన్ : బీపీ మండల్ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని నాగార్జుననగర్‌లో గల యాదవ భవనంలో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, బీసీల రిజర్వేషన్ పోరాటయోధుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 16వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కాశీయాదవ్, నాగరాజు, సురేష్, కోటయ్య తదితరులున్నారు.

దేవరకొండలో బీపీ మండల్ జయంతి

దేవరకొండ: బీసీల ఆరాధ్య దైవం బీపీ మండల్ జయంతిని ఆదివారం దేవరకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాసంఘాల నాయకులు కంబాలపల్లి వెంకటయ్య మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి బీపీ మండల్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి యాదగిరి, చొల్లేటి భాస్కరాచారి, లింగంపల్లి మధు, కుంటిగొర్ల నాగరాజు, నరసింహాచారి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు విద్యాసాగర్‌రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న అనుముల శ్రీనివాస్‌రెడ్డి

త్రిపురారం : త్రిపురారం మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కర్ర విద్యా సాగర్ రెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, ఎంపీపీ మాజీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డిలు దుగ్గెపల్లిలో మృతుడి ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చల్లమల అమరేందర్ రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నరోత్తం రెడ్డి, అంజి రెడ్డి, కనగంటి మారయ్య, రవీంద్ర చారీ పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్: నల్లగొండలో సోమవారం నిర్వహించనున్న బెల్లయ్యనాయక్ ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ కోరారు. ఆయన ఆదివారం అంబేద్కర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరగనున్న ట్రికార్ చైర్మన్ బెల్లయ్యనాయక్ ఆత్మీయ సన్మాన సభకు ముఖ్య అతిథులుగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాలునాయక్, జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. అధిక సంఖ్యలో లంబాడాలు, బంజారాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజా సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

శాలిగౌరారం: కాలపరిమితి లేకుండా రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల తెలిపారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, కారింగుల వెంకన్న, మక్క బుచ్చిరాములు పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

నకిరేకల్ : నకిరేకల్‌కు చెందిన ప్రముఖ డాక్టర్,లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ యానాల మోహన్ రెడ్డి సతీమణి శాంతమ్మ అంత్యక్రియలు అశ్రునయాల మధ్య ఆదివారం జరిగాయి. అంతిమయాత్రలో నకిరేకల్ ఎమ్మెలే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ: ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొని మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, నాయిని మాధవరెడ్డి, పున్నవెంకటేశ్వర్లు, శ్రీశైలంయాదవ్, కిన్నెర హరికృష్ణ, నేతాల్ల వెంకటేష్‌యాదవ్, తదితరులున్నారు.

మొక్కలు పోయాయి.. బోర్డే మిగిలింది



బట్టుగూడెంలో మొక్కలు లేకుండా బోర్డు మాత్రమే ఉన్న పల్లె ప్రకృతి వనం

- చౌడు భూమిలో ఎండిపోయిన మొక్కలు
- గ్రామస్తులు చెప్పినా వినని అధికారులు
- ప్రజాధనం వృథా

పెద్దవూర: దినదినం తరగిపోతున్న అడవులను 33శాతానికి పెంచటానికి గత ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములను గుర్తించి అందులో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. వీనిలో భాగంగా మండలంలోని బట్టుగూడెం గ్రామంలో 2020 సంవత్సరంలో ఇష్టకామేశ్వరస్వామి దేవాలయం వెళ్లే మార్గంలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. ఈ భూమిని గతంలో తమకు ప్రభుత్వం ఇచ్చిందని కొందరు గ్రామస్తులు సైతం అడ్డుతగిలారు. నాడు ఎస్ఐ, తహసీల్దార్, ఎంపీడీఓలు గ్రామస్తులను ఒప్పించి చుట్టూ కంచెను ఏర్పాటు చేసి బోర్డును పెట్టి పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయించారు. అందులో తీరొక్క మొక్కలను నాటారు. ఈ భూమిలో మొక్కలు బతకవని, మొత్తం చౌడు భూమి అని నాడే గ్రామస్తులు అధికారులతో పేర్కొన్నారు. అయినా వినకుండా ఈ భూమిలో పల్లెప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. ఎంత పెట్టుబడి పెట్టినా చౌడు భూమిలో మొక్కలలో ఎదుగుదల లేకపోయింది. దీంతో చేసేది లేక ఆరు నెలల కాలంలోనే పాత కొత్తగూడెం సమీపంలో మరో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసి దీనిని వదిలేశారు. ఇందులో మొక్కలు అన్ని ఎండిపోయి కేవలం బోర్డు మాత్రమే దర్శనమిస్తుంది. ప్రజాధనం వృథా అయ్యింది.

భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ



మిర్యాలగూడ : ఆలయంలో భక్తుల సందడి



కొప్పోలులో బోనాలతో మహిళలు



చందంపేట : పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని కలాల్‌వాడీ గాంధీనగర్ వాసులు ఆదివారం భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ జరుపుకున్నారు. కాలనీలోని ముత్యాలమ్మ అమ్మవారికి చీరలు, బోనాలు, గాజులు, కుంకుమ, పసుపు లను సమర్పించడంతో పాటు కోళ్లను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కోల సైదులు ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, మాజీ వైస్ చైర్మన్ బంటు సైదులు, బంటు శ్రీను, కోల రామస్వామి, లింగంపల్లి శ్రీనివాస్, కొంక వెంకన్న, శేఖర్, రాంబాబు, దుర్గాప్రసాద్, రవి, శ్రీనివాస్, భిక్షం, మురళి, వెంకన్న, తిరుమల రమేష్, దుర్గయ్య, రాము, శివ, సైదులు తదితరులున్నారు.

బోనమెత్తిన తాళ్లగడ్డ

మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డలో గల పందిర్లపల్లి చెరువు వద్ద వెలసిన కట్టమీది ముత్యాలమ్మ అమ్మవారికి శ్రావణ మాసంలో భాగంగా ఆదివారం మహిళలు బోనాలు సమర్పించారు. స్థానిక కౌన్సిలర్ బాసాని అలివేలుగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ముత్యాలమ్మ వేడుకలకు తాళ్లగడ్డ, చైతన్యనగర్, చౌదరి కాలనీ, రామచంద్రాగూడెం తదితర ప్రాంతాల నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, చిలుకూరి బాలు, జలందర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, బంటు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

గుర్రంపోడు : మండంలలోని కొప్పోలు గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలతో గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు.

చందంపేట : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చిత్రియాల గ్రామంలో ఆదివారం పెద్దమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఏడాది శ్రావణ మాసంలో అంకాలమ్మ జాతర, పెద్దమ్మ తల్లి పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈఈ చందునాయక్, బందెల తిరుపతయ్య, అంకులయ్య, యాదయ్య, ఆంజనేయులు, మహేష్, నిరంజన్, శంకర్ పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచె కరువు



పిన్నవూరలో రక్షణ కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు



నాయినివానికుంట తండా సమీపంలో..



పెద్దగూడెంలో రోడ్డు వెంట..



తుంగతూర్తిలో..



బట్టుగూడెంలో..



తెప్పలమడుగులో..

పెద్దవూర మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లకు రక్షణ కంచె నిర్మించక పోవడంతో ప్రమాదకరంగా మారాయి. గ్రామానికి, వ్యవసాయ బోరు బావులకు విద్యుత్ సరఫరా అందించే ట్రాన్స్‌ఫార్మర్లను రహదారుల వెంట ఏర్పాటు చేశారు. వాటి చుట్టూ ఏలాంటి రక్షణ కంచెలు ఏర్పాటు చేయలేదు. దీంతో వర్షాకాలంలో ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఎర్త్ వైర్లు షార్ట్ సర్క్యూట్ అవుతున్నాయి. వీటి సమీపంలోకి వెళ్లిన పశువులు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడుతున్నాయి. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద రక్షణకు కంచెలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

– పెద్దవూర

పారిశుద్ధ్య కార్మికుడికి ఆర్థికసాయం

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు మైనం పెంటయ్య కొద్ది రోజుల కిందట రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. పేదరికం కారణంగా పెంటయ్య ఇబ్బందులు పడుతుండడంతో కంపాసాగర్ గ్రామానికి చెందిన కొండా భాస్కర్ ఆదివారం పెంటయ్యను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మైనం నాగయ్య, పరంగి నాగరాజు, మామిడి వెంకన్న,కోటయ్య, గురువయ్య, మైనం కృష్ణ, మైదరి సైదలు, జిట్టబోయిన నాగరాజు. ఏల్లావుల మహేష్, లక్ష్మణ్, బోడ్డుపల్లి సతీష్, సింగం సైదులు పాల్గొన్నారు.



కంపాసాగర్‌లో బాధితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న కొండా భాస్కర్